# నిజంగా నిజం!

— సి.హెచ్. సుధాకర్



అది మద్రాస్‌లోని ఓ సినీస్టూడియో. అక్కడ తెలుగు సినిమా షూటింగ్ జరుగుతోంది. దాదాపు పాతికమంది యూనిట్‌తో బాటు, హీరో, హీరోయిన్, నిర్మాత, దర్శకుడు, కెమేరామెన్, మేకప్‌మెన్ ఉన్నారు. హీరోయిన్ పదహారేళ్ళ బంగారు బొమ్మ. కథ టీనేజ్ లవ్. "చూడమ్మా హీరోని చూడగానే బిత్తరపోయిన నిన్ను చొరవగా ముద్దాడి తర్వాత నీచే చెంపదెబ్బ తింటాడు. ఇదీ సీన్, ఎక్కడా అశ్లీలత లేకుండా కళాత్మకంగా రావాలి.

ఇది చాలా ముఖ్యమైన సీన్. ఈ సీన్ కట్ అయితే కథలో అసలయిన ట్విస్ట్ రాక ప్రేక్షకుడు అయోమయంలో పడిపోతాడు. కాబట్టి ఏమాత్రం తేడా రాకుండా సెన్సార్ వాళ్లకి నచ్చేట్లుండాలి" డైరెక్టర్ ముగించాడు. హీరోయిన్ అర్థమయినట్టు తలాడించింది.

"ఓసారి రిహార్సల్ చేద్దామా?" డైరెక్టర్ మళ్ళీ అడిగాడు.

"ఓకేసార్" ఆనందంగా అంది హీరోయిన్.

డైరెక్టర్ నాలుగడుగులు వెనకగావేసి ఆమెనే తదేకంగా చూస్తూ అడుగులో అడుగేసుకొంటూ సమీపిస్తున్నాడు. ఆమె అమాయకంగా మొహంపెట్టి బిత్తరపోయింది. చప్పున ఆమె పెదాలు అందుకొని వడిసిపట్టుకొన్నాడు. అతని చేతులు ఆవిడ వక్షోజాలని చొక్కామీంచే అదుముతున్నాయి. గాలి కూడ చొరబడనంత గాఢంగా పీల్చేస్తున్నాడు. అలా పావుగంట సాగింది వారి చుంబనకేళి. యూనిట్ అంతా నిశ్శబ్దమయిపోయింది.

"చాలా బాగా చేశావమ్మా" భుజం తట్టి మెచ్చుకొన్నాడు డైరెక్టర్. హీరోయిన్ కళ్ళలో సంతృప్తి. ఈసారి హీరోవంతు. కెమెరా సెట్ చేశారు, లైట్స్ ఆన్ చేశారు. డైరెక్టర్ స్టార్ట్ చెప్పాడు. హీరో ఆమెని చేరుకొని పెదాలు పెదాలు అందుకొన్నాడు ఆమె కలియబడింది. అతని చేతులు ఆమె బూజ్‌షర్ట్‌లోని ఇసక మూటల్లాంటి ఎత్తులని అదుముతున్నాయి. "కట్ కట్" డైరెక్టర్ కొంపలారిపోయినట్టు అరిచాడు. హీరో హీరోయిన్ విడిపోయారు. లైట్స్ ఆరిపోయాయి. డైరెక్టర్ కోపంగా అరిచి

"ఏంటయ్యా ఇది! ఇది నటననుకొన్నావా లేదా ఆవిడ నీ భార్యనుకొన్నావా? ఎన్నడూ ఆడదాన్ని చూడనట్టు క్రష్ చేస్తున్నావ్" కాసేపాగి.

"ఈ కుర్రకారుతో ఇటువంటి సీన్‌లు తీస్తే ఇదే గొడవ" అంటూ నిర్మాతకేసి నవ్వాడు. నిర్మాతా నవ్వాడు. హీరోయిన్ నవ్వింది. నిర్మాత లేచి

"ఈమాత్రం తెలియదా మిస్టర్! నేనోసారి చూపుతాను చూడు" అంటూ హీరోయిన్‌ని పిలిచాడు.

హీరోయిన్ అతనికేసి నడిచింది. నిర్మాత ఆమెని అందుకొని పెదాలతో పెదాలు కరిచేశాడు. ఆమెని అభిముఖంగా తిప్పుకొని పెదాలని గొంతుమీదుగా ఇంకా క్రిందికి జార్చాడు. పావుగంటకి విడిపోయారు. హీరోయిన్ అటుతిరిగి చొక్కా బొత్తాములు మళ్ళీ పెట్టుకొంది. మేకప్‌మెన్ ఆమెని సమీపించి

"మేడం డ్రెస్ నలిగిపోయింది! లిప్‌స్టిక్ చెదిరిపోయింది. మేకప్ రూంలోకి వస్తారా" అంటూ రిక్వెస్ట్ చేశాడు.

ఆమె హుందాగా లోనికి నడిచింది. అరగంట తర్వాత అప్సరసలా తయారయి కొత్త డ్రెస్‌లో వచ్చింది.

"అదేంటమ్మా డ్రెస్ మార్చావ్."

"వద్దన్నా వినకుండా మేకప్‌మెన్ పాత డ్రెస్ విప్పి ఒళ్లంతా మేకప్ తిరిగి చేశాడు. ఎవర్నీ నొప్పించడం నా పాలసీ కాదు" అంది నవ్వుతూ.

"గుడ్ అదీ పైకొచ్చే లక్షణమంటే" డైరెక్టర్ నవ్వి అన్నాడు. మేకప్‌మన్ కళ్లనిండా అమృతం త్రాగిన సంతృప్తి.

"కెమెరామెన్ గారూ మీదేమైన కాంప్లైంట్ ఉందా".

"ఒక్క నిమిషం" అంటూ కెమెరామెన్ వచ్చి ఆమె చొక్కాని అటుసర్ది ఇటుసర్ది వెళ్ళిపోయాడు. ఆమె మళ్ళీ చొక్కా బొత్తాములు పెట్టుకొంది.

"నిజంగా వర్క్‌పట్ల నీ అంకితభావం చూస్తోంటే నాకు ముద్దేస్తుందమ్మా" డైరెక్టర్ ఆమె కుడి బుగ్గని ముద్దాడి అన్నాడు. ఎడం బుగ్గని నిర్మాతకి అందించింది.

ఎలాగయితేనేం ఆసీన్ పూర్తయ్యేసరికి పూర్తిగా నాలుగు గంటలు పట్టింది. నిర్మాత బయట వేచిఉన్న విలేఖరులకు కాక్‌టయిల్ ఇచ్చాడు.

"వర్క్ విషయంలో నేను రాజీపడనని మీకు తెల్సు. ఐతే ఈరోజు అటువంటి సంఘటన మరోటి జరిగింది. చిన్న దృశ్యాన్ని చిత్రీకరించడానికి అక్షరాలా నాలుగు గంటలు తీసుకొంది. ఇంతా చేస్తే ఆ దృశ్యం సినిమాల్లో ఒక నిమిషానికి మించి కనిపించదు" నిర్మాత విలేఖరులకు చెప్పుకుపోతున్నాడు.

"ఏంటిసార్ అంతగొప్ప సీన్" ఒక విలేఖరి అడిగాడు.

"చెబితే థ్రిల్ ఉండదు" నిర్మాత నవ్వాడు

"ఫెంటాస్టిక్ సర్! అందుకే మీకు మంచి అభిరుచిగల నిర్మాతగా పేరుంది" విషయాన్ని గుర్తుకుతెస్తూ అన్నాడు విలేఖరి.

"మేడం' తొలిముద్దుపై తారల అభిప్రాయాలు అనుభవాలు పేరిట ఓ మాటర్ కలెక్ట్ చేస్తుంది మా పత్రిక. ఈ సందర్భంగా మీ తొలిముద్దు గురించి చెప్పండి" మరో విలేఖరి ఆవిడని అడిగాడు.

హీరోయిన్ నిర్మలంగా నవ్వి అంది.

"తొలిముద్దు! అదో అనిర్వచనీయమైన గగుర్పాటు కల్గించే తీయని అనుభూతి. అరుదైనవరం. అది నాకింకా గగనకుసుమమే. మరి అలాంటప్పుడు నా అనుభవం ఎలా చెప్పను? ఒకటిమాత్రం నిజం నా తొలిముద్దు నా భర్తకే అంకితం. ఆ అద్భుతమైన ఘడియకోసం నా ఒళ్లంతాకళ్లు చేసుకొని చూస్తున్నాను. నా పెదాలు నా భర్త స్పర్శకోసం ఆర్రివ్వల్లా విచ్చుకొని ఎదురు చూస్తున్నాయి" లాన్ అంతా చప్పట్లుతో మారుమ్రోగింది.